BHARATH SAMACHAR DIGITAL

26, ఫిబ్రవరి 2026, గురువారం భారత్ సమాచార్

అగ్రకుల ఉన్మాదులను కఠినంగా శిక్షించాలి



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: పసిపాప మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం ప్రకటిస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామానికి చెందిన పసిపాప మౌనికను పాట్టన పెట్టుకున్న అగ్రకుల ఉన్మాదులను వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు గుజ్జుమారి బాబురావు, మాజీ సర్పంచి దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్ వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar